ప్రజాశక్తి
బుధవారం 14 ఆగస్టు 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

విలపిస్తున్న శివన్నారాయణ కుటుంబసభ్యులు, బంధువులు

యూరప్‌లో దోర్నాల వాసి మృతి

- రూ.2 లక్షలు ఇస్తేనే మృతదేహాన్ని చూపిస్తామంటున్న రూమ్‌మేట్స్
- శోకసంద్రంలో హసనాబాద్..

శివన్నారాయణ (ఫైల్)

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

బతుకుదెరువు కోసం వేరే దేశం వెళ్లి విగత జీవిగా మారాడు ఓ యువకుడు. యూరప్‌లో పెద్దదోర్నాల మండలం, హసనాబాద్‌కు చెందిన యువకుడు మృతిచెందిన ఘటన మంగళవారం వెలుగుచూసింది. కుటుంబసభ్యుల కథనం ప్రకారం..

పెద్దదోర్నాల మండలంలోని హసనాబాద్ గ్రామానికి చెందిన ఒంటేరు చిన్న ఆవులయ్య, రాజేశ్వరి లకు ఐదుగ్గురు సంతానం. వారిలో నలుగురు ఆడ పిల్లలు కాగా ఒంటేరు శివ న్నారాయణ మగ పిల్లవాడు. దీంతో తల్లిదండ్రులు శివ న్నారాయణను అల్లారు ముద్దుగా పెంచుకున్నారు. మంచి చదువు చదివించారు. శివన్నారాయణకు 30 ఏళ్ల వయస్సు రావడంతో పెళ్లి చేద్దామని అనుకుంటుండగా.. మరో రెండేళ్లు ఆగి పెళ్లి చేసుకుంటానని, అప్పట్లోగా ఇతర దేశాలకు వెళ్లి నాలుగు రూపాయలు సంపాదించుకుంటానని శివ న్నారాయణ తల్లిదండ్రులతో చెప్పి ఒప్పించాడు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా బెంగుళూరులో విధుల్లో చేరాడు. ఇతర దేశాలకు అవకాశం రావడంతో ఏడు నెలల క్రితం ▶ 2లో

భూ సమస్యలకు
మోక్షం కలిగేనా.?

- పరిష్కారం కోసం త్వరలో రెవెన్యూ సదస్సులు
- ఏళ్ల తరబడి గ్రామాల్లో భూవివాదాలు
- రెవెన్యూ పాత్ర సక్రమంగా లేకనే.!

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

భూ వివాదాలు, సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎందు కంటే అధికారులకు వచ్చే అర్జీల్లో 80 నుంచి 90 శాతం ఇవే ఉంటున్నాయి. ఏళ్ల తరబడి గ్రామాల్లో అనేక కారణాలతో భూ సమస్యలు పేరుకుపోయాయి. అధికారులు సకాలంలో జోక్యం చేసుకొని పరిష్కారం చేయడంలో వైఫల్యం.. బాధితులు కోర్టులకు వెళ్లడం వంటి కారణాలతో భూవివాదాలకు పరిష్కారం కనిపించడం లేదు. ఎవరు అధికారంలో ఉంటే ఆ వర్గీయులకు అధికారులు వత్తాసు పలుకు తారు. కొలతలు, సర్వేల పేరుతో పాలకపక్ష నేతలు చెప్పినట్లు అధికారులు విని నిర్ణయాలు తీసుకోవడంతో నష్టపోయిన బాధితులు మరో మార్గాలతో న్యాయం కోసం పోరాటాలు సాగిస్తున్నారు. ఫలితంగా రెవెన్యూశాఖ పరిధిలో ఉండే ఈ భూవివాదాలూ ప్రతి ఊరికీ ఉన్నాయి. అధికారులు అర్జీలు తీసుకోవడం తప్ప దాన్ని పరిష్కారం చేసే పరిస్థితి లేదు. తిరిగి తిరిగీ కాళ్లరిగినా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. పదేళ్ల నుంచీ ఆ పైనే ఇలా ఏళ్లతరబడి కూడా పెండింగులో ఉన్న సమస్య లున్నాయి.

త్వరలో గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పెడుతున్నారు. అక్కడ ఏ మేరకు వీటికి మోక్షం కలుగుతుందనేదీ చూడాలి. అన్ని రాజకీయపార్టీలు, సంఘాలతో మంత్రి డోలా వీరాంజనేయస్వామి సమావేశం నిర్వహించి విధివిధానాలు వెల్లడించారు. భూ సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఇంతవరకూ బాగానే ఉంది. అయితే గ్రామాల్లో ఉన్న భూవివాదాలకు అనేక కారణాలున్నాయి. ఇవన్నీ రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది సరైన నిర్ణయాలు తీసుకోనందునే అనేక కేసుల్లో పరిష్కారం దొరకలేదు. సరిహద్దు వివాదాలు, కొలతలు, విస్తీర్ణం తగ్గుదల, సర్వేనెంబర్ల తప్పిదాలు, పాసుపుస్తకాల్లో నిజమైన హక్కుదారుల పేర్లు లేకపోవడం, వారసత్వంగా వచ్చే భూముల్లో పేచీలు, ఆన్‌లైన్‌లో పేర్లు, సర్వేనెంబర్లు ఎక్కలేదని చెప్పడం, వాటాల సమస్యలు ఇలా అనేక రూపాల్లో ప్రైవేటు భూముల్లో సమస్యలున్నాయి. ఇక ప్రభుత్వ భూములు విషయానికి వస్తే అసైన్ భూములు 80 శాతం అన్యాక్రాంతమయ్యాయి. తీరప్రాంతంలో రొయ్యల కంపెనీల చేతిలో ఉన్నాయి. పెద్దపెద్ద కంపెనీలతో పాటు స్థానిక రాజకీయనేతలూ భారీగా ఆక్రమించారు. బాపట్ల మొదలు ఉలవపాడు వరకూ ఉమ్మడి ప్రకాశంలో తీరప్రాంతంలోని ప్రభుత్వ భూములన్నీ పేదల చేతిలో లేవు. అన్ని రొయ్యల కంపెనీలూ కబ్జాల్లో ఉన్నాయి. వీటిని నిజమైన పేదలకు ▶ 2లో

జిజిహెచ్‌లో వైద్య విద్యార్థుల కొవ్వొత్తుల ర్యాలీ

డాక్టర్‌ను హత్య చేసిన
నిందితులను శిక్షించాలి

▶ 3లో

ఆడ శిశువుతో అంగన్‌వాడీలు

ప్లాస్టిక్ కవర్లో ఆడ శిశువు

▶ 6లో

పండుగ వాతావరణంలో స్వాతంత్ర్య వేడుకలు

- ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఈనెల 15న జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను మంగళవారం జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు, వీక్షించేందుకు వచ్చే వారి హొదాను, సంఖ్యను దష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రొటోకాల్ ఖచ్చితంగా పాటించాలని, కార్యక్రమ నిర్వహణలో సమన్వయలోపం లేకుండా చూసుకోవా లన్నారు. అతిథులకు సీట్ల కేటాయింపు, వాహ నాల పార్కింగ్, భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. వేడుకలను వీక్షించేందుకు వచ్చే వారికి తాగునీరు, ఇతర స్నాక్స్ అవసరమైన స్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. పోలీసు కవాతు, శకటాల ప్రదర్శనలు, సాంస్కతిక కార్యక్రమాలు నిర్ధిష్ట సమయం ప్రకారం జరిగేలా పర్యవేక్షించాలన్నారు. ఎస్‌పి ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లూ చేపడుతున్నామన్నారు. వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరవుతుండటంతో అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చూడాలన్నారు. కలెక్టర్ వెంట ఏఎస్‌పి(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్‌పి అశోక్ బాబు, డిఆర్‌ఒ విశ్వేశ్వరరావు, ఒంగోలు ఆర్డీవో సుబ్బారెడ్డి, డిఎస్‌ఒ ఏ.ఉదయ భాస్కర్ ఇతర అధికారులు ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

గృహ నిర్మాణాలలో లక్ష్యసాధనకు
అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

▶ 3లో

యూరప్‌లో దోర్నాల వాసి మృతి

(మొదటిపేజీ తరువాయి)

యూరప్‌లోని అర్మేనియాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధుల్లో చేరాడు. కొంతకాలం సొంతంగానే ఇల్లు తీసుకొని ఉంటూ విధులు నిర్వహించాడు. 15 రోజుల క్రితం అక్కడ పరిచయమైన స్నేహితులతో కలిసి హాస్టల్‌లో చేరాడు. ఈ నెల 8న ఇద్దరు స్నేహితులతో కలిసి అక్కడ ఒక పార్టీకి వెళ్లాడు. హాస్టల్‌కు వచ్చిన తర్వాత శివన్నారాయణకు వాంతులు, విరేచనాలు అయ్యాయి. ఈ విషయం హసనాబాద్‌లోని తల్లిదండ్రులకు ఫోన్‌లో మాట్లాడి చెప్పాడు. 9వ తేది నుంచి శివన్నారాయణ నుంచి ఫోన్ రాలేదు. అతని స్నేహితులు మాత్రమే శివన్నారాయణ తల్లిదండ్రులతో మాట్లాడుతున్నారు. వాంతులు, విరేచనాలు అవుతుంటే ఆసుపత్రిలో చేర్పించామని, చికిత్సలు అందిస్తున్నారని చెప్పారు. తీరా 10న శివన్నారాయణ చనిపోయాడు. చనిపోయిన సమాచారం తల్లిదండ్రులకు ఈ నెల 12న తెలిసింది.

రూ.రెండు లక్షలు ఇస్తేనే శవాన్ని చూపిస్తాం..

చనిపోయిన తన కొడుకు శవాన్నైనా పంపించండి అంటూ ఫోన్‌లో ప్రాధేయపడుతున్నా అతని రూమ్‌మేట్స్ కనికరించడం లేదని శివన్నారాయణ తల్లిదండ్రులు కన్నీరు పెట్టుకుంటున్నారు. రూ.రెండు లక్షలు ఇస్తేనే శవాన్ని చూపిస్తామంటున్నారని శివన్నారాయణ తండ్రి చిన్నఆవులయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కాగా శివన్నారాయణ అకౌంట్‌లో ఉన్న రూ.10 లక్షలు కూడా రూమ్‌మేట్స్ డ్రా చేసుకున్నట్లు చిన్నఆవులయ్య ఆరోపించారు. శివన్నారాయణ మరణ వార్తతో హసనాబాద్ గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.

భూసమస్యలకు మోక్షం కలిగేనా..?

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వాల్సి ఉంది. సాగు కోసం ఇచ్చిన భూములు ఎక్కువశాతం అన్యాక్రాంతమయ్యాయి. ఇక రియల్‌ఎస్టేట్ వ్యాపారం బాగా పెరిగాక పట్టాభూములకు సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను కలుపుకొని వెంచర్లు వేశారు. దీంతో కొనుగోలు చేసిన జనం బాధితులుగా మారారు. అనేక వెంచర్లలో ఇలాంటి బాగోతాలున్నాయి. ఇల్లు కట్టుకోవాలనే ఆలోచనతో అనుమతుల కోసం దరఖాస్తు చేస్తే వాటిల్లో ప్రభుత్వ భూములుంటాయి. అప్పుడు విషయం తెలుసుకొని లబోదిబోమంటారు. అమ్మేసిన రియల్‌వ్యాపారి ఎక్కడుంటాడో కూడా తెలియదు. నాలుగేళ్లు నీళ్లు లేకుండా ఉన్న సాగర్ కాలువలను కూడా కబ్జా చేశారు. ప్లాట్లు వేశారు. ఇవి కూడా సమస్యలుగా మారిపోయాయి. శ్మశానాలూ కబ్జాల్లో చేరాయి. ఇలా ఖాళీగా కనిపిస్తే వాటిని ఆక్రమించుకోవడం పరిపాటైంది. ఇక పేదలు నివాసాలుండే అనేక చోట్ల పట్టాలు ఇవ్వని సమస్యలు కూడా ఉన్నాయి. ఇక గతంలో పేదలకు ఇచ్చిన పట్టాలు ఇతరులు కొనుగోలు చేసి.. ఇళ్లు కట్టుకున్నారు. వారి పేరు మీద స్థలం లేదు. పాత లబ్ధిదారుల పేర్లపైనే ఉన్నాయి. ఇలాంటివి కూడా వివాదాలకు దారితీస్తున్నాయి. వీటిని కూడా సరిచేయాల్సి ఉండగా ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఒంగోలు పట్టణంలోనే పట్టాలను కొన్ని వాళ్లు మార్చుకోలేక తిరుగుతున్నారు. పదేళ్లుగా పట్టాల మార్పిడి నిలిపేశారు. ఎన్నికలకు ముందు నకిలీ పత్రాలతో భూములను కాజేసే కుట్రలు పెద్దఎత్తున ముందుకు వచ్చాయి. నకిలీలతో రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయి. ఒంగోలు, మార్కాపురం, కనిగిరి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున ఈ కుంభకోణాలు నడిచాయి. సిట్ కూడా ఏర్పాటైన ఎన్నికల తర్వాత ఆగిపోయింది. వాళ్లు అధికారులకు అర్జీలు ఇచ్చారు. అవి కోట్లు విలువైన భూముల వివాదాలు. ఇంకా రికార్డులు సక్రమంగా లేకపోవడం, అధికారులు ఒత్తిళ్లకు తలొగ్గి తీసుకున్న నిర్ణయాలతోనూ అనేక భూవివాదాలు పెండింగులో ఉన్నాయి. నకిలీ పత్రాలతో భూములను కాజేసిన వ్యవహారాల్లో రిజిస్ట్రేషన్, రెవెన్యూ పాత్ర కీలకంగా ఉంది. ఎందుకంటే అసైన్‌భూములను కూడా రిజిస్ట్రేషన్ చేశారు. ఇక్కడ అధికారులు పరిశీలన లేకుండా చేశారా? అంటే అన్నీ తెలిసే చేశారు. వీటి వల్ల జిల్లాలో ఎన్నికలకు ముందు ముగ్గురు సబ్‌రిజిస్ట్రార్లు సస్పెండయ్యారు. ఎన్‌టీసీలు ఇచ్చిన అధికారుల పాత్ర కూడా ఉంది. ఈ వివాదాలు గ్రామాల్లో శాంతిభద్రతలు, గొడవలకు తావిస్తున్నాయి. రెవెన్యూ సదస్సుల్లో సమస్యలను వాస్తవదృష్టితో పరిశీలన చేసి పరిష్కారం చేసే దిశగా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకుంటేనే ఫలితం ఉంటుంది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
గౌరవనీయులైన శ్రీ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసరావుపేట
ఐ.పి.నెం.71/2023

బిట్వీన్ :
ఎనిమిరెడ్డి రామిరెడ్డి .... వాది
వర్సెస్
కాసు లింగారెడ్డి మరియు ఇతరులు ....ప్రతివాదులు

1) పొత్తులూరి వీరభద్రారెడ్డి S/o వీరారెడ్డి, వయస్సు 60 సం॥లు, ఎల్.ఐ.సి. ఆఫీసు ప్రక్కన, రైల్వే స్టేషన్ ఎదురు, చీరాల టౌన్, బాపట్ల జిల్లా, సెల్. 9000453953 .... 23వ రెస్పాండెంట్

సదరు పై నెంబరు ఐ.పి. లోని పిటీషనరు తనను ఇన్సాల్వెంటుగా ప్రకటించమని ఇందలి ప్రతివాదులపై ఐ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి.లో 23వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా అనేక పర్యాయములు నోటీసులు పంపినను, మీరు తీసుకొనక, కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీకోర్టువారు ది.29-08-2024 వ తేదీకి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ॥ 10-30 ని॥ లకు, మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారాగాని హాజరై మీకు అక్షేపణలు ఉన్న తెలుపుకోవలసినది. లేనియెడల, మీ పరోక్షమందు, విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా తేది. 29-08-2024
నరసరావుపేట,
తేది.14-08-2024

ఇట్లు
శ్రీ యం. బాలసత్యనారాయణరెడ్డి
శ్రీ పి. రవిశంకర్,
వాది తరుపు న్యాయవాదులు
నరసరావుపేట.
సెల్ నెం : 9000459359, 7989317577

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 391/2023

గోగులమూడి అనసూయ ..... వాది
వర్సెస్
ఇనమనమెల్లూరు శ్రీనివాసరావు చనిపోయినందున వారసులు
1) ఇనమనమెల్లూరు సత్యవతి మరియు ఇద్దరు ఇతరులు .... ప్రతివాదులు
టు,
డి-3,
ఇనమనమెల్లూరు వెంకట సుబ్బలక్ష్మి,
తండ్రి: లేట్ శ్రీనివాసరావు
నివాసం: విశ్వబ్రహ్మ ఆరామ క్షేత్రం,
దుర్గ కంటి హాస్పటల్ ఎదురు, కమసలిగడ్డ,
అంజయ్య రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావా మీ తండ్రి గారి బాకీ రాబట్టు నిమిత్తం కోర్టులో దావా దాఖలు చేయగా, మీకు నోటీసు ముట్టని కారణంగా పేపరు ప్రకటనకు ఆర్డర్ వేసియున్నారు. కావున నీవు స్వయముగా లేదా నీ తరపు వకీలు ద్వారా కానీ తేదీ: 29-08-2024న ఉదయం 10:30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 29-08-2024 **ఇ.శారద**
మార్కాపురం **అడ్వకేట్, మార్కాపురం.**

In The Court Of Addl Civil Judge (Sr. Division): Bapatla.
O.S.NO: 148/ 2018

Between:
Adapala Venkateswara Rao, ...plaintiff.
V/s
1. Kamineni Masthan & others .....Defendants.

To.
D2) కామినేని శ్రీనివాసరావు, S/o మస్తాన్
D3) కామినేని శ్రీహరి, S/o శ్రీనివాసరావు.
Both are Residents of poondla Village, Bapatla Mandal, Bapatla District.

పై నెంబరు దావాను వాది మీపై మరియు ఇతరులపై దావా వేసియు న్నారు. సదరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు నోటీసు నిమిత్తం పేపరు ప్రకటన జారీ చేయు చున్నారు కావున ది: 29-8-2024 వ తేదీన మీరు గాని మీ తరపు లాయరు గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్పును వెలువరించెదరు.

వాయిదా తేది : 29-08-2024

ఇట్లు
P.రఘురాం,
V. కృష్ణయ్య,
I. యల్లమందరావు,
అడ్వకేట్స్,
విజయలక్ష్మీపురం,బాపట్ల.

దావా సమను
సి.పి.సి. ఆర్డర్ 5 రూల్, 1 మరియు 5.
మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం:103/2024

భీమనబోయిన వీరయ్య .... వాది
వర్సెస్
దినారి ఏలియా .... ప్రతివాది
టు,
ప్రతివాది
దినారి ఏలియా, తండ్రి: కొండయ్య,
వయసు: 60 సం॥, వ్యాపారం,
నివాసం: దిగువమెట్ట గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం నిమిత్తం అనగా వాది వద్ద నీవు 17-01-2022 వ తేదీన రూ. 1,00,000/-లు మరియు 17-01-2022వ తేదీన రూ. 50,000/- నగదు తీసుకుని బాకీపడి 2 ప్రామిసరీ నోట్లు వాది పేర వ్రాయించి ఇచ్చి బాకీ చెల్లించనందున వాది నీపైన పై కోర్టులో, పై నెంబరున దావా దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై నీకు పలుమార్లు దావా సమన్సు పంపగా వాటిని నీవు తీసుకొనకుండా తప్పించుకొనుచున్నందున, ఈ దిన పత్రిక దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 29-08-2024 వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా లేదా అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 29-08-2024 **వి.శ్రీనివాసరావు**
మార్కాపురం **అడ్వకేట్, మార్కాపురం**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఏ.నెంబర్: 313/2024
ఇన్
ఓ.ఎస్.నెంబర్: 285/2019

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జువ్విగుంట రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, జువ్విగుంట ... వాది
వర్సెస్
పూనూరి సత్యనారాయణ రెడ్డి ... ప్రతివాది
టు,
పూనూరి సత్యనారాయణ రెడ్డి,
తండ్రి చిన్న జదల రెడ్డి, వయసు 45 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయం, నివాసం గుండ్ల సముద్రం గ్రామం, మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

పై దావాలో మీరు ప్రతి వాది అయి ఉన్నారు. మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ వాయిదా తేదీ: 20-08 2024న ఉదయం 10:30 గంటలకు పై వారి కోర్టులో మీరు గాని, మీ తరపు లాయర్ గారి ద్వారా గాని వాయిదాకి హాజరై ఆన్సర్ దాఖలు చేయవలెను. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ప్రదేశము: పొదిలి
తేదీ:13-08-24
వాయిదా తేదీ: 20-08-2024 ఇట్లు
షేక్ సలీమ్ బాషా,
అడ్వకేట్,
పొదిలి మండలం, గ్రామం,
ప్రకాశం జిల్లా.
సెల్ : 9966154786

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 133/2023
ఇన్
ఓ.ఎస్. 391/2023

గోగులమూడి అనసూయ ...... పిటీషనర్/వాది
వర్సెస్
ఇనమనమెల్లూరు శ్రీనివాసరావు చనిపోయినందున వారసులు
1) ఇనమనమెల్లూరు సత్యవతి మరియు ఇతరులు
.... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
టు,
ఆర్-3,
ఇనమనమెల్లూరు వెంకట సుబ్బలక్ష్మి,
తండ్రి: లేట్ శ్రీనివాసరావు
నివాసం: విశ్వబ్రహ్మ ఆరామ క్షేత్రం,
దుర్గ కంటి హాస్పటల్ ఎదురు, కమసలిగడ్డ,
అంజయ్య రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావా మీ తండ్రి గారి బాకీ రాబట్టు నిమిత్తం కోర్టులో దావా మరియు ఐ.ఏ. 133/2023 అరియర్స్ మరియు లీవ్ శాలరీ జప్తు నిమిత్తం దాఖలు చేయగా, మీకు నోటీసు ముట్టని కారణంగా పేపరు ప్రకటనకు ఆర్డర్ వేసియున్నారు. కావున నీవు స్వయముగా లేదా నీ తరపు వకీలు ద్వారా కానీ తేదీ : 29-08-2024న ఉదయం 10:30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 29-08-2024 **ఇ.శారద**
మార్కాపురం **అడ్వకేట్, మార్కాపురం.**

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఓ.ఎస్.నెం:27/2018

కందూరి వెంకట రామాంజనేయులు ... వాది
వర్సెస్
కొమ్మాది నాగ మోహనరావు ...... ప్రతివాది
టు,
కొమ్మాది నాగ మోహనరావు, తండ్రి: సత్యమయ్య రామసముద్రం గ్రామం, త్రిపురాంతకం మండలం.

పై నెంబరు దావాలో వాది దావా పరిహారం కోరి మీపై పై కోర్టులో దావా దాఖలు చేసినందున సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు వాయిదా 28-08-2024వ తేదీన ఉన్నది. మీరు 28-08-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, లాయరు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 28-08-2024 **షేక్ షహానాజ్‌బేగం**
మార్కాపురం **అడ్వకేట్, మార్కాపురం.**

మహారాజశ్రీ ఒకటవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో ఒంగోలు
OS NO : 85/2023

షేక్ మీరావలి ...వాది
మరియు
షేక్ ముస్తాక్ మరియు అమీన్ అహ్మద్ ...ప్రతివాది

పై దావాలో ప్రతివాది అయిన షేక్ ముస్తాక్ అమీన్ అహ్మద్ S/o రషీద్ ,వయసు 58 సంవత్సరాలు ముస్లిం, డోర్ నెంబర్ 8-226-7-5, NGO కాలనీ, విశ్వనాథపురం, పొదిలి, (పొదిలి గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా.

అను మీరు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులను పంపిననూ తప్పుడు సమాచారంతో మీరు వాటిని తిప్పి పంపించుట వలన శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈపబ్లికేషను నోటీసును వేయడమైనది. ముఖ్యముగా తెలుపునది ఏమనగా మీపై వాది ప్రోనోటు నిమిత్తం రూ.56,73,400/ రావలెనని దావా వేసి ఉన్నారు. పై దావా మీ నోటీసు గురించి తేదీ 23-08-2024 కు వాయిదా అయిఉన్నది ఆ రోజున మీరు స్వయంగా గాని లేదా లాయర్ ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10:30 కి హాజరై సంజాయిషీ చెప్పుకొనని యెడల పై దావా అందరి పరిష్కారమున శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమేంది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఇట్లు
రాజారాం.ఎమ్
ఎమ్.రాజ్యలక్ష్మి
అడ్వకేట్స్, ఒంగోలు
సెల్ : 9440183051

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 87/2016

1) జమ్మిగుంపుల రామయ్య చనిపోయినందున వారసులు
2) జమ్మిగుంపుల పిచ్చయ్య ...... వాది
వర్సెస్
పెమ్మసాని పిచ్చమ్మ మరియు ఇతరులు..ప్రతివాదులు
టు,
డి-5) జమ్మిగుంపుల పెద్దనాగయ్య,
తండ్రి: లేట్ రామయ్య
డి-6) జమ్మిగుంపుల చిన్న నాగయ్య,
తండ్రి: లేట్ రామయ్య
డి-7) జమ్మిగుంపుల సుబ్బమ్మ, భర్త: కోటయ్య
డి-8) అయినేని ఆదినారాయణమ్మ,
భర్త: వెంకటేశ్వర్లు
అందరి నివాసం: జమ్మిదోర్నాల గ్రామం పెద్దదోర్నాల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసిననూ మీకు నోటీసులు ముట్టని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటనకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు తేదీ: 29-08-2024 ఉదయం 10:30 గంటలకు స్వయముగా లేదా వకీలు ద్వారా కానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 29-08-2024 **ఇ.శారద**
మార్కాపురం **అడ్వకేట్, మార్కాపురం.**

బహిరం వేలం ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:07/2024 **తే:13-08-2024**

ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం గ్రామ పంచాయతీ ఏరియా కొత్తూరులో గల మంచినీటి చెరువులో యాద్రుచ్ఛికంగా ఉన్న చేపలను విక్రయించుటకు బహిరంగ వేలం పాటలు తే 22-08-2024ఉదయం 11గంటలకు తిమ్మసముద్రం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జరగబోవు పాటలలో పాల్గొను వారు ఈదిగువ తెలిపిన విధంగా దరావత్తు చెల్లించి పాటలలో పాల్గొనవచ్చును.

వ.నెం	చెరువుకుంట పేరు	చెల్లించవలసిన దరావత్తు	సర్వేనెం	విస్తీర్ణం
1	కొత్తూరు మంచి నీటి చెరువు	5000/-	140/1	ఎ.55.00

టెండరు షరతులు మరియు ఇతర నియమ నిబంధనలను గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

కంచర్ల సాల్మన్ రాజు **ఇంకొల్లు చంద్రశేఖరరావు**
సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, తిమ్మసముద్రం గ్రామపంచాయతీ, తిమ్మసముద్రం
నాగులుప్పలపాడు మండలం నాగులుప్పలపాడు మండలం

మున్సిపల్ ఉపాధ్యాయుల..

పని సర్దుబాటుపై చర్యలు తీసుకోవాలి

ఎంఇఒకు యుటిఎఫ్ నేతల వినతి

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

మున్సిపల్ ఉపాధ్యాయుల పని సర్దుబాటుపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఒవి. వీరారెడ్డి కోరారు. మార్కాపురం ఎంఇఒ బి . రాందాస్ నాయక్‌ను ఆయన కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో 14 ప్రాథమిక, ఒక ప్రాథమికోన్నత, మూడు ఉన్నత పాఠశాలలు ఉన్నట్లు తెలిపారు. వాటిలో గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్దుబాటు ప్రక్రియలో మున్సిపల్ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలిగించేలా ఉందని వాపోయారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఎస్‌జిటిలుగా సర్‌ప్లస్ చూపించకుండా అవసరమైన సబ్జెట్ టీచర్స్ స్కూల్ అసిస్టెంట్లు లేదా ఎస్‌జిటిలుగా మున్సిపల్ పాఠశాలలకు సర్దుబాటు చేయాలన్నారు. మున్సిపల్ పాఠశాలలో సర్‌ప్లస్‌గా ఉన్న ఉపాధ్యాయులను ఆయా మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలలో సర్దుబాటు చేసే విధంగా చొరవ చూపి రాష్ట్ర ప్రభుత్వ దష్టికి ఈ సమస్యలను తీసుకుని వెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.శ్రీరాములు, జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్, మున్సిపల్ ఉపాధ్యాయుల జిల్లా కన్వీనర్ ఎన్ఎస్ఎఎల్. రవికుమార్, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి ఎ.శేషయోగయ్య, కోశాధికారి ఎం.శ్రీనివాస నాయక్, కుటుంబ సంక్షేమ పథకం కన్వీనర్ డి. నాగ ఫణీంద్ర బాబు పాల్గొన్నారు.

ఎంఇఒకు వినతి పత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

పని సర్దుబాటు ఉత్తర్వులు రద్దు చేయాలి

గిద్దలూరు రూరల్ : ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పని సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వై. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. విద్యా రంగానికి గొడ్డలి పెట్టుగా ఉన్న 117 నంబరు జీవో ఉత్తర్వులు రద్దు చేసి 53 నంబరు జీవో ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగోన్నతి కల్పించారు. అనంతరం పని సర్దుబాటు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెరగాలంటే ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖా మంత్రి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించాలని.అన్ని మేనేజమెంట్ పాఠశాలల్లో ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు. ప్రస్తుతం సర్‌ప్లస్ వారిని మండలంలోనే సర్దుపాటు చేయాలన్నారు. ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయం తరువాతే ఈ ప్రక్రియ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా అదనపు కార్యదర్శి హుమయున్ కబీర్, జిల్లా బాధ్యులు డి. వెంకటేశ్వర్లు, పాండు, జి.పాండు, గిద్దలూరు, కోమరోలు మండలాల అధ్యక్షులు దేవసహాయం, డివి.పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒకే చోట.. రెండు ప్రమాదాలు..

- 12 మందికి గాయాలు
- అత్యవసర ల్యాండింగ్, రహదారి మధ్యలో పెట్టి న రాళ్లను ఢీకొన్న కారు
- అదే రాళ్లను ఢీకొని బోల్తాకొట్టిన టెంపో వాహనం

ప్రజాశక్తి-శింగరాయకొండ

వేర్వేరు ప్రమాదాల్లో 12 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన శింగరాయకొండలో జాతీయ రహదారిపై ఉన్న రన్‌వే వద్ద మంగళవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. తొలుత తిరుపతి నుంచి నరసాపురం వెళ్తున్న కారు అత్యవసర ల్యాండింగ్, రహదారి మధ్యలో పెట్టి బండ రాళ్లను ఢీకొంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న పులపర్తి కుమార్ రాజా, పులపర్తి సరస్వతి, పులపర్తి భావన, పడవల మంగతాయారమ్మ, పడవల హనుమంతరావు గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన కారును పక్కకు తీసి బండరాయను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. అదే సమయంలో తిరుపతి నుంచి 12 మందితో కొండపి మండల పెట్లూరు గ్రామానికి వస్తున్న టెంపో వాహనం అదే రాయిని ఢీకొని బోల్తా కొట్టింది. దీంతో టెంపోలో ప్రయాణిస్తున్న కొండపి మండలం మండలం పెట్లూరు గ్రామానికి చెందిన పుట్టా కష్ణ చైతన్య , శోభారాణి రాయపాటి బాపయ్య, రాయపాటి శ్రీకాంత్, లక్ష్మీ ప్రియ, మహేంద్ర ,టెంపో డ్రైవర్ వెంకారెడ్డికి గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న పోలీసులు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్ కు తరలించారు. రన్‌వే సిమెంటు రోడ్డు కావడంతో రెండు పక్కల వాహనాలు వేగంగా రావడం ఈ ప్రమాదం చోటుచేసుకుందని రెండు వాహనాల డ్రైవర్లు చెబుతున్నారు. తొలుత కారు ప్రమాదంలో గాయపడిన వారిని కాపాడడానికి వచ్చిన పోలీసులకు సైతం తమకు పెను ప్రమాదమే తప్పిందని చెబుతున్నారు. గాయపడిన వారికి సహాయం చేస్తున్న పోలీసుల పైకి టెంపో వాహనం రావడంతో వారు అప్రమత్తమై ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఎస్ఐ శ్రీరామ్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన రెండు వాహనాలను క్రేన్ సహాయంతో ప్రక్కకు తీయించాడు. వాహనాలు రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

ప్రమాదంలో దెబ్బతిన్న కారు

బోల్తాకొట్టిన టెంపో వాహనం

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి దామోదర్

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌పి దామోదర్

జిల్లా ఎఆర్. దామోదర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరు గురించి సిఐ సి హెచ్,హజరత్తయ్య, ఎస్ఐ శ్రీరామ్‌ను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రమాదానికి గురైన టెంపో వాహనం డ్రైవర్ వెంక రెడ్డితో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రమాద సమయంలో ఘటనా స్థలానికి చేరుకున్న ఎఎస్ఐ బేగ్, హెడ్‌కానిస్టేబుల్ తిరుపతి స్వామి మాట్లాడారు. అర్ధరాత్రి సమయంలో ప్రమాదం జరిగినప్పుడు జాగ్రత్తగా ఉండాలని వారికి సూచించారు. తాము ప్రమాదం నుంచి క్షేమంగా బయడినట్లు వారు ఎస్‌పి తెలిపారు. దీంతో పోలీసు సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. రన్‌వేపై ప్రమాదాల నివారణకు తీపసుకోవాల్సిన చర్యలపై జాతీయ రహధారి, రన్‌వే అధికారులతో మాట్లాడతానని ఎస్‌పి ఈ సందర్భంగా తెలిపారు. రన్‌వేపై ఇప్పటి వరకూ జరిగిన ప్రమాదాల వివరాలతో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని సిఐ హాజరత్తయ్య, ఎస్ఐ టి, శ్రీరాం కు సూచించారు. బండరాల కారణంగా చోటు చేసుకున్న ప్రమాద ఘటనలో హైవే అథారిటీ అధికారులపై కేసు నమోదు చేయాలని ఎస్‌పి సూచించారు. ప్రజల ప్రాణాలతో చలగాటమాడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

ప్రజలతో జవాబుదారీతనంగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పోస్టాఫీసుకు వచ్చే ప్రజలతో సిబ్బంది జవాబుదారీగా వ్యవహరించాలని తపాల ఇన్‌స్పెక్టర్ మదన్ మోహన్ తెలిపారు. యర్రగొండపాలెం పోస్టాఫీసును మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. తపాల సేవింగ్ ఖాతాలు, తపాల జీవిత బీమా పథకాలు, ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంకు సేవలను ప్రజలకు అందించాలని తెలిపారు. వాటి పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. పోస్టీఫీసుకు వచ్చిన ఖాతాదారులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు ఆర్‌డి పుస్తకాలు లేవని తెలపడంతో వెంటనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మొయిల్ వర్సెస్ శంకర్ ప్రసాద్, సబ్ పోస్టు మాస్టర్ కొండా నాయక్, పోస్టు మ్యాన్లు కమల్, అహమ్మద్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి తహశీల్దారుగా శైలేంద్ర కుమార్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల ఇన్‌ఛార్జి తహశీల్దారుగా శైలేంద్ర కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన పెద్దారవీడు తహశీల్దారుగా పని చేస్తున్నాడు. పెద్దదోర్నాలకు పోస్టింగ్ ఇచ్చిన పి బాలాజీ విశ్వనాథ్ విధుల్లో చేరక పోవడంతో ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

శైలేంద్ర కుమార్

ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలో ఖరీఫ్ సీజనల్‌లో సాగు చేసిన పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని ఎఒ కెవి.శేషారెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 15 వరకూ ఈ క్రాప్ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులు, కౌలు రైతులు ఈ-పంట దరఖాస్తు ఫారం పూర్తి చేసి, తమపొలం పూర్తి వివరాలు నమోదు చేసి గ్రామ వ్యవసాయ సహాయకులతో ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

పింగళి వెంకయ్యకు నివాళి

ప్రజాశక్తి- గిద్దలూరు

జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవ జీవితం అందరికీ ఆదర్శం, స్ఫూర్తిదాయకమని గ్రంథ పాలకురాలు ప్రసన్న కుమారి తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో పింగళి, బళ్లారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు దేశానికీ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. అనంతరం చిన్నారుల చేత హర్ ఘర్ తిరంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆటో బైకు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాల య్యాయి. ఈ ఘటన యర్రగొండపాలెం పట్టణంలోని కొలుకుల సెంటర్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో గంజివారిపల్లి గ్రామానికి చెందిన బాబు గాయపడ్డాడు. బాబు యర్రగొండపాలెం వచ్చి తన పని ముగించుకొని బైకుపై గంజివారిపల్లి వెళ్తుండగా ఆటో ఢీ కొట్టినట్లు బంధువులు తెలిపారు. క్షతగాత్రుడి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.

చిన్నారులను అభినందించిన ఎస్పీ

ప్రజాశక్తి - చీరాల

యోగా అంటే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సు సాధించడానికి ప్రాముఖ్యత కలిగినదని, చిన్న వయస్సులో విద్యార్థులు యోగాలో ప్రావీణ్యం పొంది జిల్లాస్థాయిలో గెలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించటం అభినందనీయమని ఎస్పీ తుషార్ డూడి అన్నారు. చీరాలకు చెందిన యోగా టీచర్ వి సుబ్బారావు వద్ద శిక్షణ పొందిన చీరాల బాష్యం, నారాయణ, విజ్ఞాన భారతి పాఠశాలల విద్యార్థులు ఒంగోలులో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 14, 15తేదీల్లో వైజాగ్ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో పాల్గొనేందుకు వెళ్లబోతున్న నేపథ్యంలో పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ తుషార్ డూడిని మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరితో మాట్లాడారు. వారు ఎటువంటి యోగాసనాల్లో ప్రావీణ్యత కలిగివున్నారో అడిగి తెలుసుకున్నారు. యోగా క్రీడాకారుల పోటీల్లో అద్భుతమైన ప్రతిభ ప్రదర్శించడం గర్వకారణమని అన్నారు. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక శ్రేయస్సుకు ప్రామాణికతను చాటుతున్నాయని అన్నారు. సమాజంలో ఆరోగ్యాన్ని, శాంతిని, సానుకూలతను ప్రోత్సహించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. వైజాగ్‌లో జరగబోవు రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో కూడా విజయం సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పెన్సిల్‌తో చిత్రీకరించిన ఎస్పీ చిత్రపటాన్ని స్వహస్తాలతో తయారు చేసిన బొకేలను అందజేశారు. విద్యార్థులు కళాత్మకంగా తయారు చేసిన హ్యాండ్మెడ్ బొకేలు, పెన్సిల్ ఆర్ట్స్‌ను చూసి విద్యార్థుల సృజనాత్మకతను అభినందించారు.

చిన్నారులను అభినందిస్తున్న ఎస్పీ తుషార్ డూడి

మహిళా చైతన్యానికి మారుపేరు కనుపర్తి

ప్రజాశక్తి - బాపట్ల

మహిళల్లో చైతన్యం నింపి స్వాతంత్రోద్యమంలో మహిళలను భాగస్వామ్యం చేసిన కనుపర్తి వరలక్ష్మమ్మ మహిళా చైతన్య దీప్తి అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి సుబ్బారావు అన్నారు. కనుపర్తి వరలక్ష్మమ్మ 46వ వర్ధంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో పట్టణంలో సేలంవారిపాలెంలో ఆమె విగ్రహానికి మంగళవారం పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ శిష్యురాలిగా జీవితాంతం నేత చీరలే ధరించారని అన్నారు. మహిళల చేత రాట్నలక్ష్మీ వ్రతాలు చేయించి, వారి చేత నూలు వడికించారని అన్నారు. 'ఓటు పురాణం' రచించి స్త్రీలందరూ ఎన్నికల్లో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. స్త్రీ హితైషిణీ మండలిని స్థాపించి స్త్రీల కోసం విద్యాలయాన్ని, గ్రంథాలయాన్ని నిర్వహించారని చెప్పారు. ఆమె తన జీవితాంతం స్త్రీల అభ్యున్నతికి పాటుపడ్డారని ఆమె సాహిత్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు, అధ్యాపకులు నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరలక్ష్మి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నిర్వాహకులు

జిఎస్‌టి కమిషనర్ ఆనందకుమార్‌కు అభినందన

ప్రజాశక్తి - వేమూరు

విశాఖపట్నంలోని పోర్ట్ ఏరియాలోని సెంట్రల్ జిఎస్‌టి భవన్‌లో ఎపి ఆడిట్ (సిజిఎస్‌టి) కమీషనర్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన 1997 బ్యాచ్ ఐఆర్‌ఎస్ అధికారి పులిపాక ఆనందకుమార్‌ను గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెంరాజ్ కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సాలెం రాజ్ మాట్లాడుతూ ఆనంద కుమార్ తెనాలి ప్రాంతానికి చెందిన వ్యక్తిగా ఈ ఉద్యోగ బాధ్యత చేపట్టక ముందు గుజరాత్‌లో కచ్, చెన్నై జిఎస్‌టి కమిషనర్‌గా పని చేశారని అన్నారు. గతంలో రైల్వే మంత్రి మునియప్ప, రోడ్ల రవాణాశాఖ మంత్రిగా పనిచేసిన సర్వే సత్యనారాయణకు ఒఎస్‌డిగా పని చేశారని తెలిపారు. కొంత కాలం కేంద్ర ప్రభుత్వంలో ఇండియన్ ఓవర్సీస్ సెల్‌కు డైరెక్టర్ కూడా పని చేశారని అన్నారు. ఆనేక మంది పేద విద్యార్థులను చదివిస్తున్నారని అన్నారు. సివిల్స్ కోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు మోటివేషన్ తరగతులు చెప్పి ఆనేక మంది విద్యార్థులను సివిల్స్ వెట్కపు నడిచే విధంగా పని చేస్తున్నారని వివరించారు.

ఆనందకుమార్‌ను అభినందిస్తున్న సాలెం రాజ్

'అవయవదానం' రిజిస్ట్రేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - బాపట్ల

అవయవదానంతో మరణానంతరం లోకాన్ని చూడొచ్చని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి ఎస్ విజయమ్మ అన్నారు. ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రెడ్ క్రాస్ సంయుక్తంగా పట్టణంలోని ఎకో హౌస్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన రక్తదానం, మరణానంతరం శరీర అవయవ దానం రిజిస్ట్రేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ చేపట్టిన బృహత్తర కార్యక్రమం భవిష్యత్తులో సత్ఫలితాలు ఇస్తుందన్నారు. అవయవ దానం ఆవశ్యకతను వివరించారు. సంస్థ నిర్వాహకులు శరత్ బోస్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ విధమైన ప్రజాహిత కార్యక్రమాలు మరిన్ని చేపడతామన్నారు. శిబిరంలో 16 మంది రక్తదానం చేయగా 50మంది అవయవ దానంకు తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ హక్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బిఎస్ నారాయణ భట్టు, విశ్రాంత ఆచార్యులు సిహెచ్ సత్యనారాయణ, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శరత్ బోస్

సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాది రామకృష్ణారెడ్డి

వితంతు పింఛన్లపై అవగాహన

ప్రజాశక్తి - చీరాల

వితంతు పెన్షన్ పొందటం పట్ల అవగాహన తప్పనిసరిగా అవసరమని బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది ఎ రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని ఈపురుపాలెం పంచాయతీ కార్యాలయంలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వితంతు పెన్షన్లపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వితంతు పెన్షన్ ఏ విధంగా పొందాలి, దానికి సంబంధించిన దరఖాస్తును ఎలా చేయాలో వివరించారు. న్యాయ సేవాధికార సంస్థ న్యాయ సహాయం చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ సేవలను అవసరమైన మహిళలు వినియోగించుకోవాలని కోరారు. ఏ విధమైన న్యాయ సహాయం కావాలనుకున్న న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు కొమ్మనబోయిన వాసు, కొమ్మనబోయిన సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో మహిళకు కుట్టు మిషన్ బహూకరణ

మహిళకు కుట్టుమిషన్ బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ పూర్వ అసిస్టెంట్ గవర్నర్, రొటేరియన్ అద్దంకి లేవిప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా వారి సౌజన్యంతో స్థానిక రాంనగర్‌కు చెందిన పేద మహిళ పుండ్ల కోటేశ్వరమ్మకు కుట్టుమిషన్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ ప్రతి రొటేరియన్ తమ పుట్టినరోజు, పెళ్లిరోజులను సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని పేర్కొన్నారు. తొలుత బర్త్‌డే కేక్ కట్ చేసి లేవి ప్రసాద్‌కు రోటరీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. తమ కుటుంబ పోషణకు కుట్టుమిషన్ ఎంతో ఉపయోగపడుతుందని, తనకు సహాయం చేసినందుకు లేవిప్రసాద్‌కు, రోటరీ సంస్థకు కోటేశ్వరమ్మ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అళహరి హరిప్రసాద్, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, గాడేపల్లి దివాకరదత్తు, పువ్వాడ రామకోటేశ్వరావు, సంకా సుబ్రహ్మణ్యం (బాబు), నర్రా శ్రీలక్ష్మి, కొల్లా భువనేశ్వరి, పసుపులేటి ఆంజనేయులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కనపర్తి సుందర్రావు

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి కూలీలకు అందాల్సిన వేతనాలు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు విడుదల చేయించిన ఎన్‌డిఎ కూటమి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి సుందర్రావు కృతజ్ఞతలు తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను ఉపాధి పనులు లేక కూలీలు ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఉపాధి పనులు గ్రామ సభల్లో పంట కాలవలు, చెరువులు మరిన్ని గుర్తించకపోవడంతో పనులు లేక కూలీలు ఇబ్బంది పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. 2024 – 25 సంవత్సరంలో గ్రామ సభల ద్వారా ఉపాధి పనులను గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి కూలీలకు 100రోజులు పని కల్పించాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు.

విద్యార్థులతో జడ్జి డి నాగవెంకటలక్ష్మి

కెజిబివి పాఠశాల్లో జడ్జి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - అద్దంకి

ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవా కమిటీ చైర్మన్ డి నాగ వెంకట లక్ష్మి సంతమాగులూరు కెజిబివి విద్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. వసతులను తనిఖీ చేశారు. ముందుగా న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు అవసరమైన చట్టాలు వివరించారు. విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థుల సమస్యల గురించి, అందజేస్తున్న వసతులు, ఆహారం పరిశీలించారు. అనంతరం బల్లికురవలోని కెజిబివి విద్యాలయంలో కూడా తనిఖీ చేశారు. విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు.

ఫ్యాక్టరీని పరిశీలిస్తున్న అధికారులు

ఫ్యాక్టరీని పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - మేదరమెట్ల

స్థానిక సింథైట్ మిర్చి ఫ్యాక్టరీని సంబంధిత అధికారులు మంగళవారం పరిశీలించారు. ఇటీవల ఫ్యాక్టరీని ఆపాలని గ్రామస్తులు ఆందోళన చేయడంతో నెలరోజుల పాటు సమయం ఇవ్వాలని, తాము సరి చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించుకున్నారు. అందులో భాగంగా వారానికి ఒకసారి అధికారులు ఫ్యాక్టరీలో వచ్చిన మార్పులను, బిగించిన కొత్త మిషనరీలను, ఫ్యాక్టరీ యాజమాన్యం తీసుకుంటున్న చర్యలను పరిశీలి స్తున్నారు. దానిలో భాగంగా ఫ్యాక్టరీని పరిశించారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోలర్ ఈఈ రాఘవరావు, సిఐ శివరామకృష్ణమరాజు, తహశీల్దారు వెంకటేశ్వర్రావు, ఆర్ఐ పాల్గొన్నారు.

తాతినేని ప్రసాద్‌కు నివాళులర్పిస్తున్న ఆనందబాబు

తాతినేని ప్రసాద్‌కు నివాళి

ప్రజాశక్తి - కొల్లూరు

తెలుగుదేశం సీనియర్ కార్యకర్త తాతినేని మోహన్ తండ్రి తాతినేని నాగేంద్ర ప్రసాద్ (55) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృత దేహాన్ని శాసన సభ్యులు నక్క ఆనందబాబు, తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ సందర్శించి నివాళులర్పించారు. ఎంఎల్ఎ వెంట తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఫోన్ పే ద్వారా బిల్లు చెల్లించొచ్చు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

విద్యుత్ బిల్లులను గతంలో మాదిరిగా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా చెల్లించవచ్చని విద్యుత్ శాఖ ఇన్చార్జి పి ఏడుకొండలు తెలిపారు. గత 3నెలలుగా విద్యుత్ బిల్లుల్లో చెల్లింపుకు ప్రభుత్వం వెర్షన్ మార్చడంతో చెల్లింపుల్లో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వం పరిశీలన జరిపి విద్యుత్ బిల్లులు జాప్యం జరగకుండా ఉండేందుకు గతంలో మాదిరిగానే ఫోన్ పే ద్వారా చెల్లించుకునే అవకాశాన్ని కల్పించిందని అన్నారు.

కాలువ నిర్మాణం కోసం తీసిన గుంతతో..

పొంచి ఉన్న ప్రమాదం

- కోత దిశగా సిమెంట్ రహదారి అడుగు భాగం
- వాహనాల రాకపోకల సమయంలో రోడ్డు కుంగిపోయే ప్రమాదం
- చోద్యం చూస్తున్న అధికారులు
- ప్రజల్లో ఆందోళన

7ప్రజాశక్తి-మార్కాపురం

మురుగు కాలువ నిర్మాణం కోసం సిమెంట్ రహదారి పొడవునా తీసిన గుంత ప్రమాదకరంగా మారింది. నాలుగు నెలలుగా దాన్ని గురించి పట్టించుకోవడం లేదు. ఈ గుంత ద్వారా నీటి ప్రవాహం జరుగుతోంది. వర్షాల సమయంలో నీటి ప్రవాహం అధికంగా ఉంటుంది. గుంత సిమెంటు రహదారి ప్రక్కనే తీశారు. నీటి ప్రవాహం కారణంగా సిమెంటు రహదారి అడుగు భాగం కోతకు గురైంది. రోజు రోజుకూ రహదారి అడుగు భాగంలోని మట్టి కొట్టుకుపోతోంది. ఈ రహదారిలో భారీ వాహనాలు, స్కూల్ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. వాహనాల రాకపోకల సమయంలో రహదారి కుంగి ప్రమాదం పొంచి ఉంది. మార్కాపురం మున్సిపాలిటీ 16వ వార్డులోని భగత్‌సింగ్‌నగర్ కాలనీ ప్రధాన రహదారిలోని దుస్థితి నెలకొని ఉంది. భగత్‌సింగ్ నగర్ కాలనీ ప్రధాన రహదారిలో కొంత భాగం మురుగు కాలువలు నిర్మించారు. రహదారి ఆసాంతం కాలువ నిర్మాణం చేపట్టలేదు. కాలువ ఉన్నంత వరకు మురుగు నీరు పారుతోంది. ఆ తర్వాత మురుగు నీరు ఖాళీ ప్రదేశాల్లోకి, రహదారిపైకి వస్తుంది. మురుగునీటితో వచ్చే దుర్వాసన భరించలేక ప్రజలు ఫిర్యాదు చేశారు. ఫలితంగా తాత్కాలికంగా జెసిబి యంత్ర సాయంతో సిమెంట్ రహదారి ఆనుకుని కాలువలా తవ్వారు. ఎన్నికల ముందు ఈ కాలువ తర్వారు.అనంతరం కాలువ నిర్మాణం కోసం నిధులు మంజూరు కాలేదు. నీటి ప్రవాహం కారణంగా సిమెంటు రహదారి అడుగు భాగం రోజుకు కొంత మేర కోతకు గురవుతోంది. పైన రహదారి బాగున్నా... అడుగు భాగంలో సిమెంటు రహదారి క్రింద గొయ్యి ఏర్పడుతోంది. ఈ రహదారిలో నిత్యం 20కి పైగా స్కూల్ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. అదేవిధ:గా సిమెంటు లారీలు, భారీ వాహనాలు తిరుగుతుంటాయి. వచ్చే వాహనదారుడికి రహదారి క్రింద భాగంలో గోతులు ఏర్పడ్డాయనే విషయం తెలియదు. స్కూల్ బస్సులు, భారీ వాహనాలు రాకపోకల సమయంలో రహదారి కుంగిపోతే ప్రమాదం జరిగే అవకాశాం ఉంది అంగన్‌వాడీ స్కూల్ వద్ద తీసిన గుంతలో నిలిచిన మురుగు నీటి కంపుతో చిన్నారులు. అంగన్‌వాడీ సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే కాలువ నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే కాలువ నిర్మాణం కోసం తీసిన గుంతను పూడ్చాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాలువ నిర్మాణం కోసం తవ్విన గుంత

ప్రమాదాన్ని నివారించాలి

కె.రత్నాకర్, భగత్‌సింగ్ నగర్ వాసి

భగత్‌సింగ్ నగర్ కాలనీ ప్రధాన రహదారి నీటి ప్రవాహంతో సిమెంట్ రహదారి కింద మట్టి కోతకు గురైందని, ఈ పాటికే రహదారి లోపల సొరంగంలా ఏర్పడింది. వాహనాల రాకపోకల సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. మున్సిపల్ అధికారులు ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి కాలువ నిర్మాణం చేపట్టాలి. లేని పక్షంలో కాలువ నిర్మాణం కోసం తీసిన గుంతను పూడ్చి వేయాలి.

గిరిజనులతో మాట్లాడుతున్న నాబార్డు ఎజిఎం

మామిడి తోటలు పరిశీలన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గిరిజనులు రైతులుగా ఎదగాలని నాబార్డు ఎజిఎం రవికుమార్ తెలిపారు. మండల పరిధిలోని అంకమ్మగూడెం చెంచు గూడెంలో గిరిజనులు సాగు చేస్తున్న మామిడి తోటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. అనంతరం రవి కుమార్ మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం కింద గిరిజనులకు సంక్రమించిన భూమిని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా అభివద్ధి చేసినట్లు తెలిపారు. ఆ భూముల్లో చెంచు గిరిజనులు పండ్ల తోటలను సాగు చేసుకునేందుకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో మరింత అభివృద్ధి సాధించాలని తెలిపారు. రవికుమార్ వెంట వెలుగు ఎసి కె. లక్ష్మిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - కంభం రూరల్

మండల పరిధిలోని జంగంగుంట్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రూ.50 వేల విలువైన దుస్తులను గ్రామస్తుడు నెమిలిదిన్నె రంగారెడ్డి తమ మాతమూర్తి వీరమ్మ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. అమెరికాలో సాఫ్‌వేర్ ఉద్యోగం చేస్తున్న రంగారెడ్డి గ్రామానికి వచ్చిన ప్రతిసారి పాఠశాల విద్యార్థులతో మమేకమై వారి మాట్లాడటం, వారికి ప్రోత్సాహక బహుమతులు అందించడం అభినందనీయమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.పిచ్చిరెడ్డి, కె.జాన్, కాంతారావు నాయక్, ఎం. నారాయణ, రవీంద్ర నాయక్,లలిత, శివ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని ఎంఇఒ-2 మల్లూ నాయక్, ఎఎస్ఐ మూర్తి తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్‌లో భాగంగా సార్డ్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పిచ్చిరావు అధ్యక్షతన అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తు పదార్థాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వాటిని సేవించడం వల్ల అనారోగ్యం పాలవుతారని చెప్పారు. మత్తు పదార్థాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. అనంతరం మానవహారం చేపట్టారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఆంజనేయులు, సార్డ్ బాల ప్రకాశం ఎపిఎం మందా మరియబాబు, ఉపాధ్యాయుడు షేక్ సాధిక్, బాల ప్రకాశం సిబ్బంది శషి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞచేస్తున్న అధికారులు, విద్యార్థులు

భారీ వర్షం.. అన్నదాతల హర్షం..

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ప్రాంతంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. రైతుల కంది, మిరప, పత్తి, పంటలు సాగు చేసుకునేందుకు పొలాలను సిద్ధం చేసుకొని ఉన్నారు. ఇటీవల కాలంలో పదును వర్షం కురవకపోవడంతో రైతులు వర్షం కోసం ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో భారీ వర్షం కురవడంతో పొలాలు పదునవుతాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాటికే సాగు చేసిన పంటలకు ఈ వర్షం జీవ పోసినట్లేనని రైతులు చెబుతున్నారు.

రహదారిపై చేరిన వర్షపు నీరు



తహశీల్దారును సన్మానిస్తున్న నాయకులు

తహశీల్దారుకు సన్మానం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అమ్మద్‌ను టిడిపి కూటమి మండల నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

యువజన దినోత్సవం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ప్రపంచ యువజన దినోత్సవం నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులు బిఎస్.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. . ఈ సందర్భంగా కొంత మంది స్వచ్ఛంద సేవా సామాజిక కార్యకర్తలకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు గోటికే రవీంద్రా రెడ్డి, మల్లారెడ్డి,కొమ్మునూరు సర్పంచి కర్నాటి రామసుబ్బారెడ్డి, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఇఒపిఆర్‌డి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గ్రామాల సుస్థిర అభివృద్ధే లక్ష్యమని, ప్రణాళికా బద్ధమైన కార్యచరణతోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి సాధ్యమని ఇఒపిఆర్‌డి ఈదుల రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు 2024- 25పై మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి గ్రామ పంచాయతీలకు వస్తున్న నిధులు, ఆదాయ వనరులను కలుపుకొని చేపట్టాల్సిన పనులను రూపొందించ ఎకోవాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఎలా వినియోగించాలి, గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదల, తాగునీటి సరఫరాపై వివరించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల ద్వారా పంచాయతీలకు ఆదాయ వనరులు సమకూరే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్, కార్యదర్శులు రామ సుబ్బయ్య, రామారావు నాయక్, రమేష్‌రెడ్డి, సర్పచులులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇఒపిఆర్‌డి రాజశేఖర్‌రెడ్డి

త్రిపురాంతకం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, క్లాప్ మిత్రులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఫీల్డ్ సందర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వర ప్రసాద్, ఇఒఆర్‌డి మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జ్వరపీడితుల విషయంలో అశ్రద్ధ చేయొద్దు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.సురేష్ కుమార్

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజాశక్తి దినపత్రికలో ఈనెల 13న ప్రచురితమైన 'ఇంటింటా జ్వర పీడితులే' కథనానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.సురేష్ కుమార్ స్పందించారు. యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు వైద్యాధికారులతో మంగళవారం మాట్లాడారు. జ్వరపీడితుల సర్వే నిర్వహించి రక్త పరీక్షలు చేయాలని ఆదేశించారు. పంచాయతీ కలిసి ఫాగింగ్ చేయించి దోమలు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈగలు వాలిన పదార్థాలు తినకుండా జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. కాచ్చి చల్లార్చిన నీరు తాగేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో ఆరోగ్య విద్యను బోధించాలని వైద్యులను ఆదేశించినట్లు తెలిపారు.

ఈ క్రాప్ట్ నమోదు పరిశీలిస్తున్న తహశీల్దారు నెహ్రూబాబు

ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి - అమృతలూరు

మండలంలోని తురుమెళ్ళలో జరుగుతున్న ఈ క్రాఫ్ నమోదును తహశీల్దారు కె నెహ్రూ బాబు మంగళవారం పరిశీలించారు. ఈ పంట నమోదును వ్యవసాయ, రెవిన్యూ శాఖల సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఏ రోజు ఏ సర్వే నెంబర్ నుండి ఏ సర్వే నెంబర్ వరకు ఈ పంట నమోదు చేస్తారనే వివరాలు గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవిన్యూ అధికారులు ముందుగా రైతులకు తెలియజేసి ఆ రైతుల వివరాలను ఈ పంట యాప్ ద్వారా రైతుల సర్వే నెంబర్లో సాగు చేసిన పంట వివరాలను జాయింట్ అజమాయిషి ద్వారా నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా తహశీల్దారు రైతులతో మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ పంట నమోదు ద్వారా రైతులు ఉచిత పంటల బీమా, అన్నదాత సుఖీభవ పథకం, పంట నష్టం జరిగిన సందర్భంలో నష్టపరిహారం, వ్యవసాయ రుణాలు పొందటానికి ఈ పంట నమోదు తప్పనిసరని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ఎఈఓ ఐ శ్రీకాంత్, విఎఎ డి బాలభాస్కర్, గ్రామ సర్వేయర్ పి స్వర్ణలత, తురుమెళ్ళ గ్రామ రైతులు పాల్గొన్నారు.

మానవ హారం నిర్వహిస్తున్న ఎన్‌సిసి క్యాడెట్లు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టీసీ రవి చంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఎన్‌సిసి విద్యార్థులు నిషా ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగం వలన తలెత్తే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు మానవ హారంగా ఏర్పడి పొగాకు, మత్తు పదార్థాలైన గంజాయి, సారాయి, కోకైన్‌లను వినియోగిస్తే ఆరోగ్యానికి హాని కలుగుతుందని చెప్పారు. విద్యార్థులు నిత్య జీవితంలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. మంచి అలవాట్లను పెంచుకుని, ఏకాగ్రతతో చదువుకుని, ఉన్నత శిఖరాలకు అధి రోహించాలన్నారు. యువత మత్తుకు అలవాటు పడి నిండు జీవితాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు. మాదక ద్రవ్యాల అలవాటు వల్ల అవయవాలు దెబ్బ తిని ఆరోగ్యం దెబ్బతిని కాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడతారని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు మానసికంగా కృంగిపోతారకి అన్నారు. నాడీ వ్యవస్థ దెబ్బతిని ఆరోగ్యం క్షీణించి పోతుందని తెలిపారు. జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని అన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌సిసి కేర్ టేకర్ కె బాలగురవయ్య, తెలుగు అధ్యాపకులు ఎం భీమయ్య, హిస్టరీ విభాగధిపతి డాక్టర్ మందపాటి దాసు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - అద్దంకి

సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి డి నాగ వెంకటలక్ష్మి తెలిపారు. కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్ కేసులతో పాటు సివిల్, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వివాద కేసులు పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు.

ఆకట్టుకున్న తిరంగా ర్యాలీ

బాపట్లలో తిరంగా ర్యాలీ దృశ్యాలు

ప్రజాశక్తి - బాపట్ల

హర్ ఘర్ తిరంగా ర్యాలీ పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రజలు తమ ఇళ్లపై, అధికారులు కార్యాలయాలపై, వాహనదారులు వాహనాలపై జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కోరారు. మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో హైస్కూలు నుండి అంబేద్కర్ సర్కిల్, రథం బజార్, ఎంజీ రోడ్డు, తహశీల్దారు కార్యాలయం, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య రోడ్డు ద్వారా హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించిన ర్యాలీలో ఎన్‌సిసి క్యాడేట్స్ 50 అడుగుల జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీ ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో పట్టణ సిఐ అహ్మద్ జానీ, జనసేన ఇన్‌ఛార్జి నామన శివన్నారాయణ, టిడిపి పట్టణ నాయకులు గొలపల శ్రీనివాసరావు, మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం రాజశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చీరాల : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన భారీ జాతీయ జెండా ప్రదర్శన పట్టణంలో రెపరెపలాడింది. స్థానిక మహిళా కళాశాల నుండి భారీ జాతీయ జెండాతో పట్టణంలో జాతీయ జెండా కీర్తిని చాటుతూ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. కళాశాల నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండు, గడియార స్తంభం, కూరగాయల మార్కెట్ మీదగా సాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్ర వచ్చిందని అన్నారు. వందల మంది విద్యార్థులతో ర్యాలిని మహిళా కళాశాల ప్రిన్సిపాల్ స్నేహలత జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఈశ్వర్ లాల్ నాయక్, వంశి, వెంకట గోపి పాల్గొన్నారు.

చీరాలలో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మండలంలోని గుళ్ళపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో చెరుకుపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు ఎపి ఎస్‌ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ తెలిపారు. స్వతంత్ర సమరయోధులు దేశ స్వతంత్ర కోసం చేసిన త్యాగాలను నేటితరం విద్యార్థినీ, విద్యార్థులకు తెలియచేయటం దేశ భక్తిని పెంచడంలో విద్యార్థుల మేదోశక్తిని పెంచడానికి క్విజ్ దోహదం చేస్తుందని అన్నారు. పోటీల్లో జిల్లా వ్యాప్తంగా 25 టీంలు పాల్గొన్నట్లు తెలిపారు. స్వతంత్ర దినోత్సవం పోరాటాల చిత్రాలు, జాతీయ నాయకులు ఫోటోలు, ఆడియో, విడియో ద్వారా మొదట ప్రిలిమినరీ రౌండ్ నిర్వహించి ఫైనల్ రౌండులో 6 ఆరు టీంలకు నిర్వహించినట్లు తెలిపారు. చెరుకుపల్లి జెడ్‌పి స్కూలుకు చెందిన వై రిషిశ్రీ, జి చైత్ర పౌర్ణమి, టి నవీన్ కుమార్ ప్రథమ స్థానం, సూర్యపల్లి విపి అండ్ జిఎస్‌ఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు పి ఆదర్శబాబు, ఎబివి శ్రీనివాస్, ఎం హర్ష మణికంఠ ద్వితీయ స్థానం, పెసర్లంక జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు టి సునీత, ఎం భవ్యశ్రీ, ఎం తేజశ్రీ తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. నిజాంపట్నం జెడ్‌పి స్కూలు, భట్టిప్రోలు విశ్వశాంతి హై స్కూల్, నరసాయపాలెం డాక్టర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులకు ఎంపికైనట్లు తెలిపారు. హెచ్‌ఎంలు కాటూరు లక్ష్మీనారాయణ, కె కవిత, కూచిభట్ల శ్రీనివాసశర్మ, బొలగాని వెంకటేశ్వరరావు, బడుగు రామారావు, పార్థసారధి, మందపాక వెంకట సాంబశివరావు, వాకా శ్రీనివాసరావు, మోర్ల వెంకటేశ్వరరావు, రాజా బాబు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ చేసిన ఎస్‌ఐ

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని ఈపురిపాలెం జాతీయ రహదారిలో వాహనాలను ఈ పరిపాలనలో భాగంగా ఎస్ఐ శివ కుమార్ మంగళవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లి, దండ్రులు ఇవ్వవద్దని అన్నారు. చట్టాలు కఠిన తరంగా ఉన్నాయని అన్నారు. మహిళలకు వాహనాలు ఇస్తే వారిపై చర్యలు ఉంటాయని అన్నారు. అనంతరం వాహనాలను తనిఖీలు చేశారు.

ప్లాస్టిక్ కవర్లో ఆడ శిశువు

కారు షెడ్డులో వదిలేసిన గుర్తుతెలియని వ్యక్తులు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మానవత్వాన్ని మంట గలిపే ఘటన చోటు చేసుకుంది. మండలంలోని ఏల్చూరు దర్గా సెంటర్లోని కారు షెడ్డులో ఆడ శిశువును గుర్తుతెలియని వ్యక్తులు ప్లాస్టిక్ కవర్లో చుట్టి పడేసిన వైనం సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఆడ శిశువు కొద్దిసేపటి తర్వాత కారు షెడ్డులో ఏడవటం ప్రారంభించిన తర్వాత అటుగా వెళుతున్న వారు తొలుత కోతి పిల్ల అరుపు అనుకున్నారు. తర్వాత ఎంతసేపటికి శిశువు ఏడవటం ఆగకపోవడంతో స్థానికులు షెడ్డును పరిశీలించారు. దీంతో కారు కింద ఉన్న ఆడ శిశువును గమనించారు. వెంటనే స్థానిక అంగన్‌వాడి సెంటర్‌కు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమాచారం ఇచ్చారు. ఆడపిల్ల పుట్టిందనే కారణంతోనే ఇలా చేసి ఉంటారని స్థానికులు ముక్కున వేలేసుకున్నారు. ఆడ శిశువును ఐసిడిఎస్, పోలీసుల సహాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాప ప్రస్తుతం చైల్డ్ హెల్ప్ లైన్ అధికారుల సమక్షంలో 108 వాహనం ద్వారా ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం శిశువు క్షేమంగా ఉన్నదని 108 ఈఎంటి హరిబాబు తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం ఎంత అభివృద్ధి చెందుతున్నా ఇప్పటికీ కొంత మంది ఆడపిల్లల పట్ల వివక్ష చూపుతూనే ఉన్నారు. అబ్బాయి పుడితే ఆనందపడటం, అమ్మాయి పుడితే బాధపడటం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ప్రజల్లో ప్రభుత్వం ఎంత అవగాహన కల్పించినప్పటికీ ఆడపిల్ల పుడితే వారిపై వివక్షత చూపుతూనే ఉన్నారు. ఆడపిల్ల పుట్టిందని అభం శుభం తెలియని పసికందుని రోడ్డుపై వదిలి వెలుతున్న ఘటనలు చూస్తున్నాం. ప్రస్తుతం ఉన్న సమాజంలో అబ్బాయిలకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని రంగంలో అమ్మాయిలూ రాణిస్తూనే ఉండి తల్లిదండ్రుల పేరును నిలబెడుతూ వస్తున్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని ప్రభుత్వాలు చెబుతున్నా కొందరు అనధికారికంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసి పుట్టబోయేది ఆడపిల్లని తెలిస్తే చంపేయడం లేదా పుట్టిన తర్వాత వదిలించుకోవడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

తడి, పొడి చెత్త సేకరణ విధానాన్ని పాటించాలి

బాపట్లలో చెత్తతో ఎరువు తయారీ శిక్షణ దృశ్యం

ప్రజాశక్తి - బాపట్ల

ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగాన్ని తగ్గించి గ్రామీణ ప్రాంతాల్లో తడి, పొడి చెత్త సేకరణ విధానాన్ని పాటించాలని విస్తరణ శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి అన్నారు. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రజలు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం నిర్వహణపై పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, క్లాస్ మిత్రులకు మండలంలోని బేతపూడి పంచాయతీలో తడి చెత్త నిర్వహణ, చెత్తతో సంపద సృష్టి కేంద్రం వద్ద మంగళవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్తను తొట్టిలో వేసి ఎరువుగా మార్చడంతోపాటు బెడ్ కంపోస్టు, వానపాముల ఎరువు తయారీతో కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ విధానంతో తయారైన ఎరువుతో మిద్దెపై మొక్కలు పెంపకం, ప్రకృతి సేద్యం వంటి వాటికి ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. దీంతో పంచాయతీలకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు. కార్యక్రమంలో ఇఒఆర్‌డి శరత్ బాబు, సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

పంగులూరు : రిఫ్రెష్ శిక్షణలో భాగంగా 2వ రోజు మంగళవారం క్లాప్ మిత్రులకు శిక్షణ నిర్వహించారు. చెత్త నుండి సంపద తయారీ షెడ్ ఫీల్డ్ విజిట్‌కు క్లాప్ మిత్రులందరినీ తీసుకువెళ్లారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం షెడ్ నిర్వహణ, తడి, పొడి చెత్త సిగ్రిగేషన్, వానపాములు ద్వారా ఎరువు తయారు చేయుట, తడి చెత్త, పొడి చెత్త అమ్మకాలు, వాటి లాభాలు, చెత్త నుండి సంపద తయారీ విధానంపై క్లాత్ మిత్రులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు. ఇన్చార్జి ఎంపిడిఒ, పంచాయతీరాజ్ ఎఈ రాంకుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ శివయ్య, పలువురు సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో 2వ రోజు మంగళవారం రిఫ్రెష్ శిక్షణ నిర్వహించారు. మండలంలోని గన్నవరం గ్రామంలో ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ ఫీల్డ్ విజిట్‌కు వెళ్లిచూశారు. మండలంలోని క్లాప్ మిత్రాలు అందరికీ ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ నిర్వహణ, తడి, పొడి చెత్త సెగ్రిగేషన్, వానపాములు ద్వారా ఎరువు తయారు చేయుట, తడి, పొడి చెత్త అమ్మకాలు, వాటి లాభాలు, చెత్త నుండి సంపద తయారు చేసే విధానాలపై క్లాప్ మిత్రలు, గ్రామపజలు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్ డి శ్రీవాసరావు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు 2వ రోజు మంగళవారం గ్రామాల్లో మెరుగైన పారిశుధ్య నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం పనితీరుపై అవగాహన కల్పించారు. ఘన వ్యర్థాల నిర్వహణను మెరుగ్గా నిర్వహిస్తున్న ఆళ్ళమూడి, కోనేటిపురం పంచాయతీల్లోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు సందర్శించారు. ఆయా కేంద్రాల్లో జరుగుతున్న వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని క్లాప్ మిత్రులు పరిశీలించారు. ఈ విధానాన్ని అన్ని గ్రామాల్లో అమలు చేయాలని ఎంపిపి డివి లలితకుమారి సూచించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి టి ఉదయభాస్కరి, ఎంపిడిఒ, ఇఒఆర్‌డి టి ఊహారాణి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రులు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో వర్మీ కంపోస్టును పరిశీలిస్తున్న అధికారులు

ఉపాధి హామీ పనుల్లో అవినీతి.?

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలోని పెద అంబడిపూడి చెరువులో ఉపాధి హామీ పనుల్లో అవినీతి జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం మూడు చోట్ల పనులు చేసి పది ఐడీలు సృష్టించి రూ.62.56లక్షలు స్వాహా చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కేవలం రూ.6లక్షల విలువైన పనులు కూడా చేయకుండా రూ.62.56లక్షల పనులు జరిగినట్లు చూపించి నిధులు స్వాహా చేశారని గ్రామస్తులు చెబుతున్నారు. ఎపిఒ, ఇసి రెండు పదవుల అధికారి, సాంకేతిక నిపుణుడు, ఫీల్డు అసిస్టెంట్ కలిసి అవినీతికి పాల్పడినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వర్షాలు కురుస్తున్న, సాగర్ కాలువ నీళ్ల వస్తున్నప్పటికీ ప్రస్తుతం చెరువులో నీళ్లు చేరలేదు. ఈ విషయమై ఎపిడి, పిడి రాజేష్‌కుమార్‌కు గ్రామస్తులు పిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కొంత మంది నకిలీ కూలీలను అడ్డం పెట్టుకుని అవినీతికి పాల్పడినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విషయమై పిడి రాజేష్‌కుమార్‌ను ప్రజాశక్తి సంప్రదించగా తర్వలో పనులు పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ అవినీతిలో మండల స్థాయి నుండి జిల్లా అధికారుల ప్రమేయం ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చెరువులో పనులు పరిశీలించి ఎంత నిధులు డ్రా చేశారనే అంశాలపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. గుంటుపల్లి, ముక్తేశ్వరం, నక్కబొక్కలపాడు, ఉప్పమాగులూరు గ్రామాల్లోని చెరువుల్లో జరిగిన పనుల్లోనూ అవినీతి ఆరోపణలు ఉన్నాయి.

ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులో మట్టి తవ్వకాలు

రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలి

సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ సుశీల

ప్రజాశక్తి - వేమూరు

ఈనెల 16నుండి వివిధ గ్రామాల్లో జరిగే రెవిన్యూ సదస్సులు విజయవంతం చేయాలని తహశీల్దారు సుశీల కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో రెవిన్యూ సదస్సులపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా నిర్వహించే సదస్సుల్లో రైతులు విరివిగా పాల్గొని భూ సమస్యలు, సదస్సుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.జనసేన ఇన్చార్జి ఊసా రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎఒ సిహెచ్ సునీత, ఈఓపిఆర్డి చొప్పర శేఖర్ బాబు పాల్గొన్నారు.

సంతమాగులూరు : ఈనెల 16నుండి సెప్టెంబర్ 27వరకు సచివాలయ పరిధిలోని గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు కె రవిబాబు తెలిపారు. ఆయా సదస్సుల్లో రెవిన్యూ పరమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేసుకోవాలని అన్నారు. ఈనెల 16న కామేపల్లి, 22న వెల్లలచెరువు, 24న అడవిపాలెం, 27న కొమ్మాలపాడు, 29న మక్కెనవారిపాలెం, సెప్టెంబర్ 3న సంతమాగులూరు, 5న పాత మాగులూరు, 6న పుట్టావారిపాలెం, 10న మిన్నేకల్లు, 12న తంగేడుమల్లి, 13న చవిటిపాలెం, 17న గురిజేపల్లి, 18న కొప్పరం, 20న పత్తేపురం, 21న బండివారిపాలెం, 23న సజ్జాపురం, 24న కుందుర్రు, 25న మామిళ్ళపల్లి, 26న పరిటాలవారిపాలెం, 27న ఏల్చూరుల్లో జరుగుతాయని తెలిపారు. గ్రామాల్లో దండోరా వేసి ప్రజలకు తెలియచేయాలని తహశీల్దారు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

పత్తి సాగు రైతుల ఈ-పంట నమోదు

ప్రజాశక్తి - అద్దంకి

ప్రతి సాగు చేసిన రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ మంగళవారం తెలిపారు. సింగరకొండపాలెంలో సాగు చేసిన మొక్కజొన్న ఈ పంట నమోదును మంగళవారం పరిశీలించారు. ఈ పంట నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా, గిట్టుబాటు ధరలు, వడ్డీ రాయితీ, పంట నష్ట పరిహారం, అన్నదాత సుఖీభవ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు గుర్తింపు కార్డులు తీసుకోవాలని చెప్పారు. పంట వారి పేరుపైనే నమోదు చేస్తామని తెలిపారు. పథకాలన్నీ కౌలు రైతులకు వర్తిస్తాయని తెలిపారు. వీరితో ఎఇఒ కోటేశ్వరరావు, విఎఎ తూమాటి సాయి బాబు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు పరిశీలిస్తున్న ఎఒ వెంకటకృష్ణ

ఆర్థిక సాయం అందజేసిన మిత్రులు

ప్రజాశక్తి - పంగులూరు

స్నేహితులు కుటుంబాలు బాగా ఉండటం కోసం ఆదుకోవాలని వారంతా భావించారు. ఒకరికొకరు ఫోన్లు చేసుకొని ఆర్థిక సహాయం చేయడానికి అంతా కలిసి వచ్చారు. ఆ కుటుంబాల సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని ముప్పవరంకు చెందిన పాటిబండ్ల శ్రీమన్నారాయణ చౌదరి కమిటీ హైస్కూలులో 2001-02లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు. ముప్పవరం గ్రామానికి చెందిన ఓలేటి సత్యనారాయణ వికలాంగుడు. అతనికి ఈమధ్య గుండెపోటు వచ్చింది. ఒంగోలులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చాడు. అతనికి, బైటమంజులూరు గ్రామానికి చెందిన సరికొండ నాగరాజు ఈనెల 9న జాతీయ రహదారి దాటుతూ బస్సు ఢీ కొట్టిన ప్రమాదంలో అక్కడికక్కడే మరణించాడు. పేదలైన వీరిద్దరి కుటుంబాలను ఆదుకోవాలని భావించిన తోటి పూర్వ విద్యార్థులు ఒక్కో కుటుంబానికి రూ.50వేల చొప్పున మంగళవారం అందజేశారు. ఓలేటి సత్యనారాయణకు ముప్పవరంలో, నాగరాజు భార్య శివపార్వతి, తల్లి చిన్న ఆదిమ్మకు బైట మంజులూరులో సహాయం అందజేశారు. ఆపద సమయంలో ఉన్న స్నేహితుల కుటుంబాలను పూర్వ విద్యార్థులు ఆదుకోవడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చక్రవరం చిన్న అంజమ్ రాజు, కుక్కపల్లి శ్రీకాంత్, తాతా రామాంజనేయులు, హరి నారాయణరెడ్డి, బ్రహ్మయ్య, ప్రసన్నాంజనేయులు, అచ్చి రాజు, అనిల్, రత్నకుమారి, అహల్య, బ్యూలా పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న స్నేహితులు

జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - పంగులూరు

జిల్లా స్థాయి ఉన్నత పాఠశాలల బాల బాలికలకు జిల్లా విద్యా శాఖ నిర్వహించిన వివిధ పోటీల్లో మండలంలోని కొండ మంజులూరు జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపర్చారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించారు. ఎపి జీవవైవిధ్యం ఆధ్వర్యంలో "జీవవైవిధ్య పరిరక్షణలో యువత పాత్ర"అనే అంశంపై జిల్లా స్థాయిలో విద్యార్థులకు సోమవారం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కొండ మంజులూరులోని రావుల జానకి రామయ్య చౌదరి జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని యల్లంకి సంధ్యరాణి జిల్లా స్థాయి వకృత్వ పోటీల్లో ప్రథమ స్థానం, 8వ తరగతి విద్యార్థులు చాతరాజుపల్లి పవన్ గోపికృష్ణ, పంచమర్తి హితేంద్ర ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలైన విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న జిల్లా కేంద్రంలో జరిగే వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, నగదు బహుమతి అందజేస్తారని హెచ్ఎం ఇమ్మడిశెట్టి అనిత తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విజేతలను పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గోలి సంధ్య, వైస్ చైర్మన్ నరసింహారావు అభినందించారు.

నూజిల్లపల్లిల్లో బిస్కెట్లు అందజేస్తున్న వీరనారాయణ

బిస్కెట్లు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనే విద్యార్థులకు తమ ట్రస్ట్ నుండి ఉచితంగా బిస్కెట్లు పంపిణీ చేసినట్లు విద్యాదాత, అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డపల్లి వీరనారాయణ తెలిపారు. మండలంలోని 44 పాఠశాలల్లో, అద్దంకి మండలంలోని చక్రాయపాలెం పాఠశాల్లో విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేసేందుకు సమకూర్చినట్లు తెలిపారు. రూ.18వేల విలువైన బిస్కెట్లు కొనుగోలు చేసి అందజేసినట్లు చెప్పారు. అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏటా ఆగస్టు 15న, జనవరి 26న గణతంత్ర వేడుకల్లో విద్యార్థినీ, విద్యార్థులకు బిస్కెట్లు అందజేస్తున్నామని తెలిపారు.

మాట్లాడుతున్న ప్లాంటేషన్ మేనేజర్ పి కిరణ్

పండ్ల తోటల పెంపకంపై అవగాహన

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలో పండ్ల తోటల విస్తీర్ణతకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఉపాధి హామీ ప్లాంటేషన్ జిల్లా మేనేజర్ పి కిరణ్ తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం సమావేశం హాలులో ఈఓ సురేష్ అధ్యక్షతన జరిగిన పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. మండలంలో 80ఎకరాలకు తగ్గకుండా పండ్లతోటల సాగు విస్తీర్ణం పెరిగేందుకు అధికారులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎఒ లావణ్య, టిఎలు, విఎఎలు పాల్గొన్నారు.

ఎంపిడిఒగా బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- సంతమాగులూరు

నూతన ఎంపిడిఒగా జి లక్ష్మీదేవి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గత ఏడాది జూలై వరకు ఎంపీడీఓగా పనిచేస్తూ కృష్ణా జిల్లా ఉయ్యూరుకు బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎంపిడిఒ కాశయ్య పిడుగురాళ్లకు బదిలీపై వెళ్లారు. లక్ష్మీదేవికి మండల పరిషత్ సిబ్బంది స్వాగతం పలికారు.

ఢిల్లీలో స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానం

ప్రజాశక్తి - బల్లికురవ

కార్యకర్త నాగమణి

స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు మల్లాయపాలెం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త జి నాగమణికి ప్రత్యేక అతిథిగా హాజరు కావాలని ఢిల్లీ నుండి పిలుపు అందినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నలుగురు అంగన్‌వాడీ కార్యకర్తలను వారి పనితీరు ఆధారంగా ఎంపిక చేసినట్లు సంతమాగులూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి డి సుధ తెలిపారు. ప్రీస్కూల్ పిల్లలకు ఆట పాటల ద్వారా చదువు బోధించడం, అభ్యసన, బోధనా సామాగ్రి తయారు చేయడం, తల్లులతో పరిచయాలు ఏర్పర్చుకుని వారిని అంగన్‌వాడీ కార్యకలాపాల్లో పాల్గొనేలా చైతన్యం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడంలో ఆమె ముందు ఉన్నారని సిడిపిఒ తెలిపారు. నాగమణితోపాటు అనకాపల్లి జిల్లా నుండి రమణమ్మ, అనంతపురం జిల్లా నుండి నిర్మలమ్మ, అన్నమయ్య జిల్లా నుండి జయలక్ష్మి ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు తెలిపారు. వీరికి ఢిల్లీలోని ఎపి భవన్‌లో వసతి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గుర్తింపు లభించినందుకు నాగమణి ఆనందం వ్యక్తం చేశారు. తోటి కార్యకర్తలు అభినందించారు.

కావూరు పాఠశాలను పరిశీలిస్తున్న అనగాని శివప్రసాద్

ప్రభుత్వ పాఠశాల సందర్శన

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని కావూరు ప్రభుత్వ పాఠశాలను రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక వసతులు, కావలసిన సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఉపాధ్యాయులకు తెలిపారు. ఒప్పంద కార్మికులు తమను రెగ్యులర్ చేయమని కోరారు. పాఠశాల్లో మరుగుదొడ్ల సమస్య, మౌలిక సదుపాయాల కల్పన గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలుపగా వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. సర్పంచ్ చెల్లి జ్యోతి రవికుమార్, మండవ తాతాజీ, తాత ఏడుకొండలు, సొంటి కోటయ్య, కేసన రామకృష్ణ పాల్గొన్నారు.

గోపికృష్ణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏసు రత్నం

తహశీల్దారుకు 'గుమ్మడి' శుభాకాంక్షలు

ప్రజాశక్తి - చీరాల

మండల ప్రజలకు రెవెన్యూ శాఖ సేవలు సకాలంలో అందజేసి ప్రజల మన్ననలను పొందాలని ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు గుమ్మడి ఏసురత్నం ఆకాంక్షించారు. ఇటీవల తహశీల్దారుగా గోపీకృష్ణ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించడంతో ఆయనను మర్యాద పూర్వకంగా మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

డ్రగ్స్ వినియోగించకుండా గట్టి నిఘా

- పాఠశాలలు, కళాశాలల్లో కమ్యూనిటీ డ్రైవ్
- గంజాయి సాగు జరగకుండా చర్యలు
- జిల్లాలో బ్లాక్ స్పాట్స్ గుర్తించాలి
- అధికారులకు కలెక్టర్ తమీమ్అన్సారియా ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా గట్టి నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వంటివి సాగు, రవాణా చేయకుండా చూడాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో, వసతి గృహాల్లో కమ్యూనిటీ డ్రైవ్ చేపట్టాలన్నారు. చెక్ పోస్టులు, సరిహద్దు ప్రాంతాలలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణాపై నిఘా ఉంచాలని, ఎక్కడి నుంచి రవాణా జరిగే అవకాశం ఉందో పరిశీలించి ముఖ్యమైన బ్లాక్ స్పాట్లను గుర్తించాలన్నారు. జిల్లాలో ఎక్కడా గంజాయి సాగు చేయడానికి వీలు లేకుండా చర్యలు చేపట్టాలని, గిద్దలూరు, యర్రగొండపాలెం వంటి మారుమూల ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో పలు చోట్ల పోస్టర్లను, ఐఈసీ మెటీరియల్ ను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఏ ప్రాంతంలో, ఏ మెడికల్ షాపులో ఎక్కువగా మత్తు సంబంధిత మెడిసిన్ అమ్మకాలు జరుగుచున్నాయో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు నిఘా ఉంచాలన్నారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు సంబంధిత మెడిసిన్‌ను అమ్మరాదని, ఈ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్‌ను హత్య చేసిన

నిందితులను శిక్షించాలి

జిజిహెచ్‌లో వైద్య విద్యార్థుల కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వైద్యురాలిపై అత్యాచారం చేసి దారుణంగా హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని పలువురు జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేశారు. వైద్యురాలి హత్యను ఖండిస్తూ ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వైద్య విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఫోరెన్సిక్ పీజీ వైద్యులు డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళా వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయటం దారుణమన్నారు. దేశంలో వైద్యులు అత్యవసర సమయాలలో 24 గంటలు, 36 గంటలు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడో ఒక చోట వైద్యులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. విధులు నిర్వహిస్తున్న మహిళా వైద్యులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. వైద్యులపై దాడులు జరగకుండా చూడటం, కఠిన చట్టాలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. పశ్చిమ బెంగాల్‌లో మహిళా వైద్యురాలిని చంపిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వైద్యులపై జరిగే దాడులను సీరియస్‌గా తీసుకోవాలని ఆయన కోరారు. వైద్యులు, వైద్య విద్యార్థులపై దాడులను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేసి వాటిని సమగ్రంగా అమలు చేయాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా వైద్యురాలి ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కె.అజయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు డాక్టర్ బి.శృతి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఓ చైతన్య సాయి, డాక్టర్ విష్ణుప్రియ, సంయుక్త కార్యదర్శులు డాక్టర్ వి.అవినాష్ కుమార్, డాక్టర్ ఎం.సాయి పవిత్ర, కోశాధికారులు డాక్టర్ రాము బి, డాక్టర్ హర్షిత, కార్యవర్గ సభ్యులు డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ సత్యసాయి, డాక్టర్ వరుణ్, డాక్టర్ మాధవీ, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటా ఓటర్ల సర్వే నిర్వహించాలి

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యదర్శి వివేక్‌యాదవ్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఇంటింటా ఓటర్ల సర్వే నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యదర్శి వివేక్‌యాదవ్ తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో మంగళవారం ఆయన అమరావతి నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా రూపొందించడానికి ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ జరుగుతుందని ఎన్నికల ప్రధాన కార్యదర్శి చెప్పారు. అక్టోబర్ 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. అక్టోబర్ 29వ తేదీన సంక్షిప్త ముసాయిదా ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. సెప్టెంబర్ 29 నుంచి నవంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. తదుపరి ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. డిసెంబర్ 24వ తేదీలోగా అభ్యంతరాలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పరిష్కార కార్యక్రమం చేపట్టాలన్నారు. 2025 జనవరి ఒకటో తేదీలోగా నిబంధనల మేరకు జాబితా సిద్ధమయ్యిందో లేదో పరిశీలించాలన్నారు. 2025 జనవరి ఆరో తేదీన సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలు పక్కాగా అమలు చేయాలన్నారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జేసీ బి సుబ్బారావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఈఆర్ఓ లు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలలో లక్ష్యసాధనకు

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గృహ నిర్మాణాలలో లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణాలలో వంద రోజుల ప్రణాళికపై జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమీక్ష నిర్వహించారు. పక్కా గృహ నిర్మాణాలు వేగంగా జరిగేలా లబ్ధిదారులలో చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. నిర్మాణాలకు అవసరమైన వనరులు సమకూర్చుకోవాలన్నారు. సిమెంటు, ఇనుము, ఇసుక వంటి సామాగ్రి అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. బాపట్ల జిల్లాలో 50,415 గృహాలు మంజూరు కాగా ఇప్పటివరకు 16,348 గృహాల నిర్మాణం పూర్తయిందన్నారు. వంద రోజులలో 1,742 గృహాలను నిర్మించాలని లక్ష్యంతో అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రానున్న సంవత్సరం జూన్ లోగా 22,001 గృహాల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు. అలాగే 6,000 గృహాలు ఒక దశ నుంచి మరొక దశలోకి వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా లబ్ధిదారులు తమ గృహాలు నిర్మించుకునేలా చైతన్య పర్చాలని ఆయన కోరారు. ప్రభుత్వం నుంచి రుణాలు మంజూరైనప్పటికీ గృహ నిర్మాణాలు మొదలు కాకపోవడంపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గృహాలు నిర్మించుకునే వారికి ఇసుక అవసరమైతే కూపన్స్ ఇవ్వాలని ఆయన చెప్పారు. తద్వారా ఇసుక సమస్య లేకుండా చూడాలన్నారు. మండల, గ్రామ, సచివాలయాల స్థాయిలో సూక్ష్మ ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆయన ఆదేశించారు. లబ్ధిదారుల్లో స్ఫూర్తి నింపాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, గృహ నిర్మాణశాఖ పిడి జె.ప్రసాద్, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

త్వరలో రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రెవెన్యూ సదస్సులు త్వరలో జరగనున్నా యని, షెడ్యూల్ ప్రకటిస్తామని రెవెన్యూ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్‌పి సిసోడియ తెలిపారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులతో ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందని సిసోడియ అన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన సదస్సులు తాత్కాలికంగా వాయిదా పడ్డాయన్నారు. తదుపరి తేదీ ప్రకటిస్తామని చెప్పారు. అన్ని గ్రామాలలో సదస్సులు జరపడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఆ గ్రామానికి సంబంధించిన మ్యాప్‌లు సిద్ధం చేసుకుని గ్రామాలలో ప్రదర్శించాలన్నారు. ఇందులో భాగంగానే నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రక్రియ జరగాలన్నారు. సదస్సులపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి, జేసీ బి.సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా అరికట్టేలా చర్యలు

అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు, రవాణాను పూర్తిగా అరికట్టేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సా రియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన ఇసుక జిల్లాస్థాయి కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు, రవాణాను అరికట్టడంతో పాటు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాల న్నారు. క్షేత్రస్థాయిలో ఇసుక రీచ్‌లను సంబం ధిత అధికారులు తరచుగా పరిశీలించాలని, ప్రభుత్వ పాలసీకి అనుగుణంగా ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక రవాణాకు సంబంధించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేప ట్టాలన్నారు. సహజ వనరులను సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గ్రామస్థాయిలో వీఆర్ఓ, వీఆర్ఏ, గ్రామ కార్యదర్శి, కానిస్టేబుల్ లేదా మహిళా పోలీస్ ఉంటారని, వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గుర్తించిన ఇసుక రీచ్ ల వద్ద అవసరం మేరకు సిసి టివిలను ఏర్పాటు చేయాలని కలెక్టర్, మైనింగ్ అధికారులను ఆదేశించారు. డివిజన్ స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలు, మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను చర్యలను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు సంబంధించి ఎలాంటి అవసరం వున్నా తెలియజేయాలన్నారు. ఎస్‌పి ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాకు ఏ మాత్రం అవకాశం లేకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని స్టాకు పాయింట్లు, ఇసుక రీచ్‌ల వద్ద సిసి కెమెరాల ద్వారా నిఘా పర్యవేక్షణను అమలు చేయాలన్నారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అదనపు ఎస్‌పి కె.నాగేశ్వరరావు, ఒంగోలు ఆర్ డిఓ జివి సుబ్బారెడ్డి, మైనింగ్ డిడి జగన్నాధరావు, డిటిసి ఆర్.సుశీల, హౌసింగ్ పీడీ ఈమని పేరయ్య, డిపిఒ ఉషారాణి, మార్కాపురం మైనింగ్ ఏడీ విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

ఆ బస్సుల యాజమాన్యాలపై

చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నిబంధనలు పాటించని విద్యాసంస్థల బస్సులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌కు ఆయన ఓ లేఖ రాశారు. జిల్లాలో వివిధ విద్యాసంస్థలకు సంబంధించిన కొన్ని బడి బస్సులు రవాణా నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. నిబంధనలు పాటించని కారణంగా గతంలో ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నాయని తెలిపారు. బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తున్నారని, అనుభవం, అనుమతి, లైసెన్స్ లేని వారు బస్సులు నడుపుతున్నారని, ఒస్సుల్లో హెల్పర్స్ ఉండటం లేదని తెలిపారు.